# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 09 మే , 2025 | పేజీలు :8


## రాజకీయాలకు అతీతంగా సంపూర్ణ మద్దతు



మెయిన్‌లో...



* కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
* లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు.
* ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ


## జూనియర్ కళాశాలలను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సిరిసిల్ల జిల్లా లో ప్రభుత్వ జూనియర్ కాలేజిలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఇంటర్ 2025 ఫలితాల విశ్లేషణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అడ్మిషన్స్ కళాశాలలో మౌలిక వసతులు కల్పన, రవాణా ఏర్పాట్లు విద్యార్థుల సంక్షేమం వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పోలీసు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లు ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని కలెక్టర్‌సూచించారు. ఫెయిల్‌అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంచాలని అన్నారు. గత 10 సంవత్సరాలలో ప్రశ్నా పత్రాలలో వచ్చిన ముఖ్యమైన పాఠ్యాంశాలను అభ్యాసన చేయించి సప్లమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ అడిట్ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టాఫ్, లెక్చరర్స్‌కు కళాశాలలో జరిగే అడ్మిషన్‌పై లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి భారతి, విద్యా, ఫైర్ శాఖల అధికారులు ప్రిన్సిపాల్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు

# పటిష్ట కార్యాచరణ

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హార్టికల్చర్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ 202526 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ కు 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.1500 ఎకరాల లక్ష్య సాధనకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు ఆసక్తి చూపుతున్న రైతుల నుంచి వెంటనే డ్రిప్, మొక్కల కోసం డిడి సేకరించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల

## భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో రూ. 17 కోట్లతో నూతనంగా నిర్మించే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులకు గురువారం ప్రభుత్వ విప్ ,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ధర్మపురి నియోజకవర్గంలోని మగ్గిడి గ్రామంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 340 మంది విద్యార్థులు గతంలో గత ప్రభుత్వం ఉన్నప్పుడు గొల్లపల్లిలో బిల్డింగు కిరాయికి తీసుకొని నడిపించినారు.అట్టి బిల్డింగ్ అకాల వర్షంతో గోడలు కూలిపోవడం వలన ఇక్కడి నుండి మగ్గిడికి తరలించడం జరిగింది .మేమే మంత్రులం మేమే రాజులంమేమే ప్రభుత్వాన్ని పాలిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు,మాజీ మంత్రి చెప్పిన మాటలు మన పిల్లలు షెడ్యూల్ కులాలకు చెందిన వారిని వారికి పక్క బిల్డింగ్ కట్టించలేకపోయారు .ప్రజలతో ఎన్నుకోబడిసంక్షేమ శాఖ మంత్రిగా ఉండి ప్రభుత్వంలో ఉన్న అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన విద్యార్థులకు బిల్డింగ్ పూర్తి చేయవలసి బాధ్యత తన పైన ఉండేది అప్పుడు వర్షాలకు కిరాయి బిల్డింగుల ఉంటే కూలిపోతే మేము వచ్చి మాట్లాడడం జరిగింది.సంక్షేమ శాఖకు మంత్రిగా ఉండి కూడా నియోజకవర్గంలో ఎక్కడ కూడా పక్కా బిల్డింగ్ కట్టియలేకపోయారు .పిల్లల సౌకర్యార్థం కోసం మగ్గిడి ఎక్కడున్నది విద్యార్థులకు సంబంధించిన తల్లిదండ్రుల పరిస్థితి దారుణంగా ఉండేది .సెలవులు వస్తే ధర్మపురి రావాలి ఆటో కిరాయి తీసుకొని వెళ్ళాలి .పాఠశాలకు వెళ్ళినంక కొత్తగా అడ్మిషన్ తీసుకోవాలంటే సుమారు 600 మంది విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ నిబంధన ఉన్న పాఠశాల కాలేజీ లో 300 మంది విద్యార్థులే ఉన్నారు .విద్యార్థులను చదివించడానికి ఎవరు ముందుకు రావడం లేదు.ఈ విషయం మా దృష్టి విప్ ,అయినంక ఏ ఈ వచ్చి రెసిడెన్షియల్ పాఠశాల పరిస్థితి ఇలా ఉంది అని తెలిపారు.దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి ,నా నియోజకవర్గంలోని ఎస్సీ డిపార్ట్మెంట్ కి సంబంధించిన రెసిడెన్షియల్ స్కూల్స్ గాని ,మైనార్టీ స్కూల్స్ ,బీసీ వెల్ఫేర్ స్కూల్స్ కు సంబంధించిన విద్యార్థులందరూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారిని దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఉంటే పిల్లలు పెరిగే అవకాశం ఉందని చెప్పారని చెప్పడం జరిగింది.బిల్డింగ్ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేసిమగ్గిడిలో ఉన్నటువంటి పాఠశాలను ఇక్కడికి తీసుకురావాలని సంబంధిత ఏఈ కాంట్రాక్టర్ కి చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ ,తహసిల్దార్ వరందన్ ,ఆర్ ఐ జీవన్, అనూష ,సర్వేయర్ ,ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,చిర్ర గంగాధర్ ,పురం శెట్టి వెంకటేష్ ,తిరుపతి రెడ్డి ,అరవింద్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు .



## తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన తహసీల్దారు

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/మందమర్రి:** రైతన్నల కష్టాన్ని వెలికితీసిన 'ప్రజాపక్షం' వార్తకు తాసిల్దార్ స్పందించారు. అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యంతో దిగాలు చెందిన రైతులకు ధైర్యం చెప్పేందుకు తహసీల్దార్ సతీష్ కుమార్ గురువారం మండల పరిధిలోని సారంగపల్లి గ్రామంలో గల సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రైతులతో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపునకు లారీల కొరత ఉందని, జరిగిన జాప్యంలో అకాల వర్షం వలన తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతన్నలు ఎవరూ బాధ పడవద్దని, అధైర్యం చెందకుండా ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుప్పల నవ్య, మాజీ సర్పంచులు చంద్రకళ, రాజయ్య, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోదాంను తనిఖీ చేసిన డిఆర్ఓ

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను గురువారం డిఆర్వో వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సంధర్బంగా డిఆర్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదాంను తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవీఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వివి ప్యాట్‌ల గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ నుంచి సత్తినేని శ్రీనివాస్, బిజెపి ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఏఐఎంఐఎం పార్టీ ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, బిఎస్పీ నుంచి సిరిసిల్ల అంజయ్య తదితరులున్నారు.



## వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ అధ్యక్షుడిగా గుర్రం రాజేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/చొప్పదండి: వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మా) చొప్పదండి , రామడుగు, గంగాధర మండలాల చైర్మన్‌గా చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం రాజేందర్ రెడ్డి నియమితులయ్యారు.

ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో సన్మానించారు. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో మూడు మండలాల రైతులకు అధికారులతో కలిసి వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అధిక దిగుబడులు పొందే విషయంలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్ద తిరుపతి, మునిగాల సుధాకర్, తాళ్లపల్లి శ్రీనివాస్, గుర్రం రమేష్, మావురపు రాములు ,కడారి శంకర్, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, గడమల్ల గంగారాం, గుంటి స్వరూప, కోలపురి శ్రీకాంత్, తోడేటి డేవిడ్, నూనె చందు, పాలూరి ప్రసాద్, మారం శ్రీనివాస్, కొత్తూరు అజయ్, మామిడి శ్రావణ్, సోమిడి శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, రజాక్, నూనె శేఖర్, గన్ను సంతోష్ రెడ్డి, అజయ్ వర్మ, మస్తాన్, తిరుపతి తదితరులున్నారు.

## పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని, కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్ల మెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లా డిన గొప్ప నాయకుడని అని కొనియాడారు.

ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థు లకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్, అంతటి సాగర్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం మధుకర్ గౌడ్, అంతటి రవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లని మంకమ్మతోటలోగల జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కరీంనగర్ పట్టణంలో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలు కనీసం అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకవస్తున్నాయన్నారు. జిల్లా అధికారికి అనుమతిని పాఠశాలలు కనపడడం లేదా? అని ప్రశ్నించారు. కమీషన్లకు కక్కుత్తి పడే ఆఫీసుకే పరిమితం అయ్యారా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఎలైట్, పబ్లిక్ స్కూల్, మాస్టర్ మైండ్, సిబిఎస్‌సి పేరుతో అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పరిస్థితి కనబడుతోందన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి పర్మిషన్ లేని పాఠశాలను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడంతో విచ్చలవిడిగిగా లక్షలాధి రూపాయలను విధ్యార్థుల నుంచి వసూలు చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొందని, తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అనుమతి లేని పాఠశాలలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, రక్షక్, నాయకులు అక్షయ్, ఆంజనేయులు, విష్ణు, రాజేష్ తదితరులున్నారు.

## ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా, సైనికుల సాహసాన్ని కించపరిచేలా ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బిజెపి మహిళా మోర్చా ఆద్వర్యంలో యూనివర్సిటీ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సంధర్బంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ పెహల్గాంలో పాకిస్తాన్ ముష్కరులు ఒడిగట్టిన దారుణానికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను యావత్తు దేశ ప్రజలు హర్షిస్తుంటే బాధ్యతాయుత హోదాలో శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు సూరెపల్లి సుజాత సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.బాద్యయాతమైన ప్రొఫెసర్‌గా ఉంటూ సమాజానికి, విధ్యార్థి లోకానికి ఆదర్శంగా ఉండాల్సిన సుజాత సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా, రెచ్చగొట్టేలా వ్యవహరించడమే కాకుండా తాజాగా సైనికుల వీరోచిత పోరాటాలను కించపరిచేలా వ్యవహరించిన నేపథ్యంలో ప్రొఫెసర్ సుజాతపై చట్టపరంగా చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రొఫెసర్ సూరెపల్లి సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోండి



ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి: దేశాన్ని, సైనికుల సాహసాన్ని కించపరుస్తూ 'ఆపరేషన్ సింధూర్' ను ఎగతాళి చేసే విధంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరెపల్లి సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బిజెపి శ్రేణులు కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్బంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ది చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే దానిని తప్పుపట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని, ఇది ముమ్మాటికీ దేశ ద్రోహమేనన్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కుల మతాలకు అతీతంగా భారతీయులందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే అర్బన్ నక్సలైట్లు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి కామెంట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో సైనికుల మనోధైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు. పోలీసు కమిషనర్‌ని కలిసిన వారిలో మాజీ మేయర్ సునీల్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్లపు రమేష్, పార్లమెంటు కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపిపి వాసాల రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్, లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కొలిపాక చంద్రమౌళి, నాయకులు లడ్డు ముందడ, కొండాల్‌రెడ్డి తదితరులున్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో గురువారం గ్రామ స్వరాజ్య సంస్థ ఆద్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఐకెపి ఎపిఎం సంపత్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎపిఎం సంపత్ మాట్లాడుతూ మహిళలు కుట్టు శిక్షణ పొంది ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ధనలక్ష్మి , సీసీ సతీష్, సీఏ కవిత, రమ్య, ట్రైనర్ లావణ్య, పంచాయితీ కార్యదర్శి తిరుపతి, కొమ్ము అభిలాష్, హెచ్ఎం షమీఖాన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన మిత్ర బృందం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : తమ చిన్ననాటి మిత్రుడు వారితో లేకున్నా ఆ మిత్రుడు కుటుంబానికి ఆపదలో ఆదుకొని అండగా నిలిచి మానవత్వం చాటారు సహచర మిత్రులు.ఇటీవల అనారోగ్యంతో మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన కన్నాల సురేష్ కుటుంబానికి 1992 బ్యాచ్ కి చెందిన 10th క్లాస్ మిత్రులు సురేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడు సురేష్ కుటుంబం యొక్క స్థితిగతులు గమనించిన మిత్రులు వారి కుటుంబాల అవసరాల నిమిత్తం10500/నగదు 10000/ విలువగల బియ్యం వంట సమానులు మిట్టపల్లి ప్రవీణ్ చేతుల మీదుగా అందచేసారు. మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ బాల్య మిత్రుని మరణం తీరని లోటని,వారి కుటుంబానికి అండగా ఉంటామని వారిని ఓదార్చారు, ఐలా సాంబమూర్తి ఒక్కడే అంత్యక్రియలు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కుటుంబానికి సహాయం చేసిన కందునూరి కుమార్ ని కొనియాడారు,ఇట్టి కార్యక్రమంలో గజబీంకర్ శ్రీనివాస్,కామని వెంకట రమణ,విజయ్,సర్వర్ పాషా,క్యాంపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్స్ వితరణ

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో వాలీబాల్ సమ్మర్ క్యాంప్ లో పాల్గొంటున్న క్రీడాకారుల కోసం దాతలు రెండు సూపర్ వాలీ బాల్స్ ను అందజేశారు. ఈ వాలీబాల్స్ అందించిన దాతలు నలుమాచు రమేష్, అమిరిశెట్టి తిరుపతి స్పోర్ట్స్ క్లబ్ తరఫున జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గాజుల రాజమల్లు , సీనియర్ రిపోర్టర్ సామల హరికృష్ణ దొడ్ల దేవేందర్ పటేల్ , స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిరైస్ ఔట్‌రిచ్ అవగాహన సదస్సు

ప్రజాపక్షం/సుల్తానాబాద్:సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్యాంకు మేనేజర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఏజీఎం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ బ్యాంక్ మేనేజర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాల విధివిధానాల ప్రాముఖ్యత గురించి యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నగునూరి అశోక్, మండల అసోసియేషన్ అధ్యక్షులు పురుషోత్తం రావు, అసోసియేషన్ నాయకులు, జయపాల్ రెడ్డి, పల్ల మురళి, కేశవరావు, ఇతర రైస్ మిల్లర్స్ యజమానులు, మహిళా సంఘం గ్రూప్ సభ్యులు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు








**ప్రజాపక్షం/చొప్పదండి :** రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను చొప్పదండి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కాంగ్రెస్ పార్టీ జిల్లాఈ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, రామడుగు మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, మాజీ ఎంపిపి ఒల్లాల కృష్ణహరి, మద్దసాని రంగన్న, గుర్రం రమేస్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, మునిగల చందు, నెరుమాట్ల మల్లేశం, గుంటి స్వరూప, కొట్టె చంద్రయ్య, ఇర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, బాలకృష్ణ, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, పెద్ది రాజేందర్, కొలపురి శ్రీకాంత్, పలూరి ప్రసాద్, జహంగీర్, పిట్టల వెంకటేష్, నూనె చందు, నూనె శేఖర్, గడమల్ల గంగారం, సోమిడి శ్రీనివాస్, మేడి శంభయ్య, గంగరాజు, చన్ పాషా, ఎలుగు రాజేందర్, ఎండి రజాక్, ఎస్కె మస్తాన్, రాజేందర్ రెడ్డి, రమేష్, కాంగ్రెస్ నాయకులున్నారు.

**రామడుగు :** యువజన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షుడు అనుపురం పరశురాం గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో హైస్కూల్ మైదానంలో చిన్నారులతో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మామిడి దిలీప్ కుమార్, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చొప్పదండి అనిల్ కుమార్, నేరెళ్ల మల్లేశం, మల్యాల అక్షయ్ కుమార్, ఎడవెల్లి సాగర్, వాలీబాల్ కోచ్, ఆశా కార్యకర్తలు, చిన్నారులున్నారు.

**ఇల్లందకుంట :** తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ముందస్తుగా నిర్వహించారు. ఇల్లందకుంట మండల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో , గజమాలతో సత్కరించారు. ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలె రామారావుతో పాటు నాయకులున్నారు.

**జమ్మికుంట :** రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం పురస్కరించుకుని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి, శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల రాజు తదితరులున్నారు.

**కొత్తపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు డిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా డిసిసి ప్రధాన కార్యదర్శి మూల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ తన స్వంత పోరాట పటిమతో ఎదిగారని గుర్తుచేశారు. రాజకీయాల్లో విలక్షణ శైలితో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు. ఆకారపు భాస్కర్‌రెడ్డి, మడుపు మోహన్, బొమ్మ శ్రీరాం, ఈశ్వర్‌గౌడ్, మాజీ సర్పంచ్ జంగపెల్లి మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ మూల రాజిరెడ్డి, చంద్రయ్య గౌడ్, దాసరి మహేందర్, శంకర్, గుమ్మడి రాజుకుమార్, ఎండి ఖాజా అలీ, రాజు, కర్రె రవీందర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, దామోదర్, గట్టయ్య, శేషయ్య, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, గుండేటి రవీందర్ తదితరులున్నారు.

**పెద్దపల్లి టౌన్ :** రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్టీఎ సభ్యులు మంథని సురేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అనాధలకు పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం మంథని సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ఎస్‌యూఐలో చురుకుగా పని చేసిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించగా గెలిచి తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పోరాటం చేశారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పొన్నం ప్రభాకర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న గొప్ప వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.







## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు గురువారం స్వామివారి చందనోత్సవం కనుల పండువగాసాగింది. ఈ కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య, జెర్సి డాక్టర రామకృష్ణ, డిసి జక్కు రవీందర్, లయన్స్ కమిటీ జెర్సి పిన్న శ్రీనివాస్, ప్రెసిడెంట్ మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జరావు, క్యాషియర్ పప్పుల శ్రీనివాస్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ వోజల మోహన్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ కట్ట శ్రీహరి, ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్, దేవాలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల హరీశ్వర్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ వేముల రాజు, కస్తూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## తడిసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లుకు తరలింపు

### జగిత్యాల జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం సేకరణ సజావుగా నడుస్తుందని జగిత్యాల జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలి. ఆధ్వర్యంలోని జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధర్నా చేసిన నేపథ్యంలో గురువారం రోజున జగిత్యాల జిల్లా సహకార అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, జితేంద్ర ప్రసాద్ చల్‌గల్ మార్కెట్ యార్డ్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ చల్ గల్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లుకు తరలించినట్టు, ఈ అంశంలో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లనట్టు జిల్లా సహకార అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గన్నిల కొరత లేదని రైతులకు తగినన్ని గన్నీలు అందుబాటులో ఉన్నట్టు జిల్లా సహకార అధికారి తెలిపారు. గురువారం నాడు జగిత్యాల జిల్లాలో 1,52,000 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసినట్టు దాన్ని సేకరణలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో ఐదవ స్థానంలో ఉన్నట్లు జిల్లా సహకార అధికారి అన్నారు. వారి వెంట జగిత్యాల రూరల్ ఎంఆర్ఓ శ్రీనివాస్, జగిత్యాల పిఎసిఎస్ సిఈఓ వేణు, సంబధిత అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

# వైభవంగా నృసింహుడి చందనోత్సవం

**ప్రజాపక్షం / ధర్మపురి :** ధర్మపురి శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ నృసింహ నవరాత్రోత్సవాలలో గురువారం స్వామివారికి చందనోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా 6వ రోజు గురువారం ఉదయం శ్రీ స్వామి వారికి పురుష సూక్త, శ్రీ సూక్త కల్పోక్త, న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, వంచోవనిషత్తులతో మన్యసూక్తముత్మోరియు, రుద్రాభిషేకం పూజలు విశేష పూజలు, సప్త హరతులు భజన కార్యక్రమమలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి చందనోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించగా, వేలాది మంది భక్తులు చందనముతోనున్న శ్రీ యోగా ఉగ్ర నరసింహ స్వామి వారలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థాన అధ్యక్షులు జె.రవీందర్, ధర్మకర్తలు ఎ.మహేందర్, ఎం. మల్లేష్, ఎన్. శ్రీధర్, ఆర్. సాయికిరణ్, ఎస్. గణేష్, ఎస్. తిరుపతి, వి.సౌజన్య నరేందర్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు చిలుముల లావణ్య లక్ష్మణ్, మాజీ దేవస్థాన అధ్యక్షులు ఎస్. దినేష్, దేవస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరేళ్ల శ్రీనివాస్ చార్యులు ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాస్ చార్యులు, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# రోడ్ల వెడల్పుపై అధికారులు బలవంత సర్వేలు చేయడం సరికాదు

**వేములవాడలో మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత చల్మెడ**



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి అనంతరం ప్రధాన రహదారి వెడల్పు చేయాలని వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ లక్ష్మీ నరసింహారావు ప్రభుత్వానికి సూచించారు. వేములవాడలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ పోలీస్ లు ఇతర అధికారులు బలవంతంగా సర్వేలు నిర్వహించడం సరికాదన్నారు. ఆలయ అభివృద్ధి అనంతరం రహదారి వెడల్పు లో భాగంగా వ్యాపారులు స్వచ్ఛందంగా రహదారి వెడల్పు సహకరిస్తామని తెలుపుతున్నారని అన్నారు. దేవాలయ అభివృద్ధికి వారు సహకరిస్తామన్నప్పుడు అధికారులు వారి సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల ద్వారా చిరు వ్యాపారులు, లాడ్జింగ్ కిరాణం వస్త్ర దుకాణం కొబ్బరి కాయలు ఆటో డ్రైవర్లు ఉపాధి పొందుతున్నారని అన్నారు. పట్టణ ప్రజల ఉపాధి దెబ్బతీసే విధంగా చర్యలు తీసుకోవడం మానాలని తాను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సూచిస్తున్నట్లు తెలిపారు.

## మత్స్యకారుల మహాధర్నాను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/చొప్పదండి:** మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం చొప్పదండిలోని మత్స్యకారుల సంఘ భవనంలో స్థానిక సంఘ నాయకులతో కలిసి ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల మంతా వృత్తి సమస్యలపై ఐక్యంగా పోరాటం చేస్తూ సాదించుకోవాలన్నారు. హైదరాబాదులో జరిగే ధర్నాకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు నూనె శేఖర్, కార్యదర్శి పిట్టల సంపత్, పిట్టల నరసయ్య, పిట్టల ఎల్లయ్య, ఘనవేని రాము, పిట్టల లచ్చయ్య, పిట్టల రాము, కూన సతీష్, పిట్టల నరేష్, పిట్టల రాము, నరసయ్య న్నారు.

## సిరిసేడులో పొన్నం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణలో కేక్ కట్ చేసారు. మామిడి మొక్క నాటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మహేష్ గౌడ్, రేణుకా ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ నాగపురి సంపత్, కాంగ్రెస్ నాయకులు బినవేని మహిపాల్, పరకాల విజయ్, భోగం మహేందర్, మురహరి రాజు, ఎండి రఫీ, దేవాలయ డైరెక్టర్లు బొమ్మిడి సతీష్, నేరెళ్ల వెంకటరాజ్యం, సంతోష్, ఆంజనేయులు, ప్రెసిడెంట్ తిరుపతి, కొండ వీరన్న, కొండ కుమార్, కొండ చంటి, భూమయ్య, రాజయ్య, మహేందర్, ఉమ్మగోని శ్రీనివాస్, శ్రీపతి రాజు తదితరులున్నారు.

## భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునికి సన్మానం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది శేఖర్ నియమితులైన సందర్భంగా గురువారం కరీంనగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ కౌన్సిల్ నెంబర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి శాలువాతో సత్కరించిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో ఎబివిపి నాయకునిగా విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేశారని పది సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ దళిత మోర్చా మండల అధ్యక్షులుగా చేశారన్నారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని ఆయన సూచించారు. శేఖర్ మాట్లాడుతూ.తన నియామకం పార్టీ కోసం నిబద్ధతతో అంకిత భావంతో పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఇచ్చిన గౌరవం అన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేస్తానన్నారు.నా నియామకానికి కృషి చేసిన పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ధర్మపరి నియోజకవర్గ ఇన్ ఛార్జి కన్నం అంజన్న,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొమ్ము రాంబాబు, మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్, మండల బీజేవైఎం అధ్యక్షులు లక్కకుల వెంకటేష్, పాల్గొన్నారు.


## సిబిల్ స్కోర్ నిబంధనలు రద్దు చేయాలి

**-సిపిఎం(మార్కిస్టు) జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్ కుమార్**




**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో సీబిల్ స్కోర్ అనే నిబంధనను వెంటనే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆయన మా ట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి రాష్ట్రంలో 16 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం విధించిన కొత్త నిబంధన సీబిల్ స్కోర్ వల్ల లక్షల మంది యువత ఈ స్కీముకు దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఉపాధి అవకాశలు లేకపోవడం వల్లనే యువత ప్రైవేట్ లోన్స్, ఇతర బ్యాంక్‌లలో అప్పు లు తీసుకున్నారని, అలాంటి వారికి సీబిల్ స్కోర్ తక్కువగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఈ విషయంలో పూర్తి స్థాయిలో ఆలోచన చేసి, ఎటువంటి నిబంధనలు పెట్టకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు.

## పర్మిషన్ లేని ప్రకృతి రిసార్ట్


గ్రామపంచాయితి కార్యాలయము పొత్తూరు
మం॥ ఇల్లంతకుంట జి.రాజన్న సిరిసిల్ల.
Panchayath Secretary
G.P. POTHUR

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూర్ గ్రామ పంచాయితీ పరిధిలో ప్రకృతి రిసార్ట్, శేషాద్రి గార్డెన్ లు అక్రమంగా నిర్మాణం అయి ఉన్నాయి. ఈ అక్రమ నిర్మాణాలకు గ్రామపంచాయతీ నుండి ఎటు వంటి అనుమతులు లేవని స్థానిక పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. వీటిపై ఇప్పటికే పలు సార్లు నోటీసులు ఇచ్చామని అయినా కూడా వారి నుండి ఎటువంటి స్పందన రాలేదని తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణమైన ఈ రిసార్ట్ లో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలతో పాటు డిజె సౌండ్ లు నిర్వహిస్తున్నట్టు సమాచారం. మండల కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరం, పక్కనే మిడ్ మానేరు డ్యాం, కూతవేటు దూరంలోనే కందికట్కూర్ ఎల్లమ్మ దేవాలయం ఉన్న అధికారులకు కనపడట్లేదా అని మండల ప్రజలు గుసగుసలు పెడుతున్నారు. ఇందులో స్విమ్మింగ్ పూల్ కూడా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించడంతో పాటు, కనీస సెక్యూరిటీ లేకుండా మెయిన్ రోడ్డుకు అనుకొని ఉన్న పట్టించుకున్న పాపాన పోవట్లేదని పొత్తూర్ గ్రామ ప్రజలు అంటున్నారు. గతంలో మండలంలోని ఓ గ్రామంలో అక్రమ నిర్మాణం చేపట్టారని మాజీ సర్పంచ్ కు చెందిన ఇంటిని కూల్చేసిన అధికారులు, మెయిన్ రోడ్డుకు అనుకొని ఉన్న రిసార్ట్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న చర్యలు తీసుకోకపోవడంపట్ల ఏదైనా రాజకీయ నాయకుని ఒత్తిడి ఉందా.. లేదంటే అధికారులకు ముడుపులు ముట్టాయేమో అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఇట్టి అక్రమ నిర్మాణాలపై పూర్తి విచారణ చేసి చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భారత వీర మహిళా సోఫియా ఖురేషి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్తావరాలపై మెరుపుదాడులు చేపట్టిన కల్నల్ సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ లు భారతదేశం గర్వించదగ్గ వీర మహిళలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ప్రశంషించారు.పహాల్గం వద్ద పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో 26మంది ప్రాణాలు కోల్పోగా ఈ దాడికి ప్రతికారంగా భారతసైన్యం ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్ లోని 9 ఉగ్ర స్తావారాలపై మెరుపు దాడులు చేయడాన్ని ప్రతి భారతీయుడు అభినందనలు తెలుపుతున్నారని కిషన్ రెడ్డి గురువారం జగిత్యాలలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ లోఆర్మీ అధికారిణి కల్నల్ సోఫియా ఖురేషి చరిత్ర సృష్టించారని కొనియాడారు.కేవలం 25 నిమిషాల్లో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి భారత సైన్యం ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాయని ఇందులో కీలక పాత్ర పోషించిన కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ల సాహసాన్ని భారతదేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని కిషన్ రెడ్డి అన్నారు.దేశ భద్రతే కర్తవ్యమని భావించి సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్ లు దేశ భక్తిని చాటారని,వీరు దేశానికి శక్తివంతమైన మహిళలని కొనియాడారు.దేశం యుద్ధం ముంగిట ఉంది... ఇలాంటి తరుణంలో భారత పౌరులందరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎవరి స్వస్థలాలకు వారే సైనికుడిలా ఉందామని కిషన్ రెడ్డి కోరారు.

## ఆపరేషన్ సిందూర్‌ను ఎగతాళి చేసిన ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఆపరేషన్ సిందూర్ పై అవమానించేలా పేస్ బుక్ లో పోస్ట్ చేసిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్. సూరేపల్లి సుజాత పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి నాయకులు జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ కు పిర్యాదు చేశారు.గురువారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలోనాయకులు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై దేశ ద్రోహి కేసు నమోదు చేయాలని జగిత్యాల పట్టణ సి ఐ వేణు గోపాల్ ను కోరారు. ఈ సందర్భంగా బి ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో శాతవాహన యూనివర్సిటీ ప్రొ. సూరేపల్లి సుజాత ఆమె పేస్ బుక్ లో పెట్టిన ఓ పోస్టు ఇండియన్ ఆర్మీ, దేశ ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా ఉందనీ, ఆమె తన సామాజిక మాధ్యమంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా సిందూరం అంటే రక్త సిందూరం లాంటిదా? నేవేదో భక్తి, పూజ, శుభానికి సంకేతం అనుకునేదాన్ని... యుద్ధాలు శవాలను, శకలాలను మిగులుస్తాయి కానీ శాంతిని కాదు అంటూ ఆమె ఫేస్బుక్లో బుధవారం పోస్టు చేయాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఆ పోస్టుపై దేశ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు.మరో వైపు ఆపరేషన్ సిందూర్ను ఎగతాళి చేసిన ప్రొ. సుజాత ముమ్మాటికి దేశ ద్రోహిఅని చెబుతూ ఆపరేషన్ సిందూర్ ను తప్పుబట్టేవిధంగా ఆమె వ్యవహరించిన తీరు దుర్మార్గమని ఆమె రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యు రాలిగా ఉండి సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె పై దేశ ద్రోహి కేసు నమోదు చేసి వారి పై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని రాజు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏ సీ ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్,అక్కినపెల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్ , బోందుకురీ శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, రామచంద్రం , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసులు అందజేత



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ఈనెల 20న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ పిలుపునిచ్చారు. గురువారం రెబ్బెన పిహెచ్‌సి డాక్టర్ సుజిత్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని , 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, 510 జిఒలో నష్టపోయిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికి కొత్త జిఒ తీసి వా3రందరికి వేతనాలు పెంచాలని పలు డిమాండ్లు చేశారు. అదే విధంగా కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి అందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌హెచ్‌ఎం జిల్లా జాయింట్ సెక్రటరి ప్రమీల, సిబ్బంది తులసి, వనిత, అరికిల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండల కేంద్రం లోని రైతు వేదిక నందు అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధనలో భాగంగాప్రతి అర్హులైన కుటుంబానికి అండగా నిలిచేందుకు కల్యాణల, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తుందని తెలిపారు. పథకాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగు రింపుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మొతిరాం ఎంపిడిఒ రమేష్, మండలం బిజెపి అధ్యక్షుడు సాయన్న, మెండే శ్రీధర్ దడిగే భోజన్న లింగన్న చిన్నారావు శంకర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,సంబధిత అధికారులు,లబ్ధిదారులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత సాధ్యం

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోనాల మండలం ఘన్పూర్ చెందిన సీనియర్ మహిళా నాయకురాలు మడవి రమాదేవి,ఆమె అనుయాయులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు మహిళా సాధికారత కాంగ్రెస్తోనే సాధ్యమని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఆడే గజేందర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## ఎంపిడిఒ కోట ప్రసాద్



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్‌రూరల్ :** ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోటప్రసాద్ సూచించారు. గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని బలగల శివారులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించి కూలీల పని తీరు, కొలతలు, పని ప్రదేశంలో కల్పిస్తు న్న వసతులపై ఆరా తీశారు. ఎండాకాలం దృష్ట్యా కూలీలు ఉదయం తొందరగా రావాలని, ఎండలు ముదురుతున్న కొద్ది పని ప్రదేశంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకుని రోజుకు రూ. 300 వేతనం వచ్చే విధంగా పని చేయాలని అన్నారు. పని ప్రదేశంలో తాగునీటితో పాటు మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం చింతగూడ నర్సరీని సందర్శించి నర్సరీలో పెరుగుతున్న మొక్కల సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఎంపిడిఒ వెంట ఎపిఒ చంద్రశేఖర్, చింతగూడ పంచాయతీకార్యదర్శికుమ్మరి హరీష్ ఉన్నారు.

# నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లపై చర్యలు



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ఎసిసిఐయు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నా స్థానిక ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి వార్డులో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ అనుమతులు పొందకుండా, ఇష్టారాజ్యంగా బోర్లు వేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నీటిని అమ్ముకుంటూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. దీనితో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, ఈ విషయమై గతంలో సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్ యాజమాన్యాలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని, నాణ్యత ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వాటర్ ప్లాంట్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయా లని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. గురువారం సమ్మె నోటీసులు రెబ్బెన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సుజిత్‌కి అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక సంహితలను వెంటనే రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులందరినీ 510 జిఓలో నష్టపోయిన వారందరినీ కొత్త జీవో ద్వారా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి అందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని, వేతన సవరణ సంఘం (పిఆర్‌సి) బకాయిలను వెంటనే చెల్లించాలని, నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని, రెండవ సహాయ నర్సు మంత్రసానులను (ఎఎన్‌ఎం) ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని, ఏజెన్సీ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ ద్వారా ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రమీల, సిబ్బంది తులసి, వనిత, మండల, అరికిల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## డిడిఎం అబ్దుల్ రావుఫ్



**ప్రజాపక్షం/కాసిపేట :** పభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని డిడిఎం అబ్దుల్ రావుఫ్ కోరారు. గురువారం ఆయన మండలంలోని మల్కపల్లి గ్రామంలో బెల్లంపల్లి రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్‌పిఒ) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ భోజన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రభుత్వం నుండి మంచి ధరలు పొందే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఎఫ్‌పిఒలు రైతుల ఆదాయం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ అందులో సభ్యత్వం పొందాలని సూచించారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు. మా కంపెనీ రైతుల సంక్షేమం కోసం నాబార్డ్ వారి సహకారంతో, 500 మంది రైతుల భాగస్వామ్యంతో 2019 సంవత్సరంలో ఏర్పడిందని, అందులో భాగంగానే రైతుల ఉపయోగం కోసం వరి కొనుగోలు కేంద్రం మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎఫ్‌పీఓ చైర్మన్ ఎంబండి కిషన్ వివరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతు పర్వతి మల్లయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, డైరెక్టర్లు కళావతి, ముత్తే బానయ్య, మల్లేష్, జనార్ధన్, బక్కన్న, మాజీ ఎంపిపి సిడం జంగు, మాజీ జెడ్‌పిటిసి రౌతు సత్తయ్య, సిఇఒ కుమార్, రైతులు హాజరయ్యారు.

# చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు తహసీల్దార్ సతీష్, ఎస్ఐ రాజశేఖర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మందమర్రి పట్టణంలోని పాలచెట్టు నుండి ఆవడం, చిత్తాపూర్, పొన్నా రం వరకు వెళ్లే ప్రయాణికుల వేసవి దాహాన్ని తీర్చేందుకు సారంగపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తహసీల్దార్, ఎస్ఐలు కలిసి చలివేంద్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సారంగపల్లి కాంగ్రెస్ నాయకులు చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పుప్పాల నవ్య, మాజీ సర్పంచులు పెద్దపల్లి చంద్రకళ, అసంపల్లి రాజయ్య, నాయకులు రాయమల్లు, తాజుద్దీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలి

## ఎస్‌పి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యువత గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస అయినట్లయితే వారిని డీ అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గంజా యి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు పండించినా, స్వీకరించినా, రవాణా చేసినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు.

# కాంట్రాక్టు కార్మిక సంఘాల విలీనం



**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** కొన్ని అనివార్య కారణాల వలన 2013వ సంవత్సరంలో (ఎస్‌సిసిడబ్ల్యూ, ఐఎఫ్‌టియూ)యూనియన్‌లో చీలిక ఏర్పడి రెండు సంఘాలుగా విడిపో యాయని, తిరిగి ఒకే సంఘం గా ఏర్పడడానికి జరగబోయే విలీన సభను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. బ్రహ్మానందం పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఒకే ఆలోచన కలిగిన రెండు యూనియన్లు కలిసి ఒకే యూనియన్‌గా ఏర్పడి పనిచేయడం కోసం ఈనెల 11న ఆదివారం భూపాలపల్లిలో విలీన సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా (ఎస్‌సిసిబ్ల్యూ ,ఐఎఫ్‌టియూ) సింగరేణిలో ఒక బలమైన సంఘంగా ఏర్పాటు చేయాలని పై నాయకత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పెద్ద ఎత్తున పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. విలీన సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు కార్మికులు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి యాదగిరి, శంకర్, సుధాకర్, రాంబాబు, సురేష్, నగేష్, విజేందర్, రాజేష్, సమ్మయ్య, శారద, మల్లేశ్వరి, శిరీష, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# దూద్‌గాం, సోన్‌పేట్‌లలో భూభారతి రెవెన్యూ సదస్సులు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : భూభారతి పైలట్ ప్రాజెక్టు రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం మెండోరా మండలం దూద్‌గాం, సోన్‌పేట్ గ్రామాల్లో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయి వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనే సమయంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని ఏవైనా సందేహాలుంటే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు హితవు పలికారు. దరఖాస్తుల పరిశీలన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత



పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్ధేశం చేశామన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన మీదట, జిల్లాలోని మిగతా మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారిగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## పేద ప్రజల అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



ప్రజాపక్షం/మోర్తాడ్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన ఉం టుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకెట్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి కలిసి, మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్నీ వర్గాలకు అందుతున్నాయన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీని పది లక్షల పెంచడంతో పాటు రూ. 500 లకే వంట గ్యాస్ సిలెండర్ అందించడం, రైతులకు రుణమాఫీ అందించడం జరిగిం దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలలో ఏవైనా చిన్న చిన్న లోపాలు ఉండి ఎవరికైనా లబ్ధిదారులకు అందుకుంటే వారు ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ నాయకులను సంప్రదించి తమకు అందాల్సిన ఫలాలు అందే విధంగా చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఎవరికైతే పథకాలు అందడం లేదో వారి వివరాలు తీసుకొని అధికారుల దగ్గరికి వెళ్లి వారికి పథకాలు అందే విధంగా చేయాలని మానాలా మోహన్ రెడ్డి సూచిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం ప్రతి పేదవాడి దగ్గరికి వెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దానికోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గోపి, మోర్తాడ్ పట్టణ అధ్యక్షుడు పుప్పాల అశోక్, వీడీసీ మాజీ ఛైర్మన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి సంస్థకు రాష్ట్ర అవార్డు




ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) రాష్ట్రస్థాయి అవార్డును కైవసం చేసుకుంది.2024–25 ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయడమేకాక,రుణాల రికవరీ లోనూ రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించింది.ఈ కృషికి గాను హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిబా పూలె ప్రజాభవన్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క,ప్రధాన కార్యదర్శి లోకేశ్ కుమార్,సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ అవార్డును ప్రదానం చేశారు.అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, డిపిఎం జ్ఞాను,ఏపీఎం సుదర్శన్‌లు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు,సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.అవార్డు రావడానికి ప్రోత్సాహం కల్పించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్‌లకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి కారకులు ఎవరు?



ప్రశాంత్‌రెడ్డి దమ్ముంటే చర్చకు రా మేము సిద్ధంగా ఉన్నాం: మానాల

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి కారణం ఎవరు ? ప్రశాంత్‌రెడ్డి దమ్ముంటే చర్చకు రా.. మేము సిద్ధంగా ఉన్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి విలేకరుల సమవేశంలో మాట్లాడారు. ప్రశాంత్‌రెడ్డి కా ంగ్రెస్ ప్రభుత్వంపై సిఎంపై చేసిన ఆరోపణలు ఆయన అహంకారానికి రాజకీయ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా చేసి మిగులు బడ్జెట్‌లోని రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన మాట నిజం కాదా అని ప్రశాంత్ రెడ్డి చెప్పాలన్నారు. ప్రశాంత్‌రెడ్డి ఎప్పుడు మాట్లాడిన ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప సలహాలు, సూచనలు ఇచ్చింది లేదని బీఆర్ఎస్ హయాంలో అన్ని వ్యవస్థలను ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని సరి చేస్తూ ముందుకెళుతున్న క్రమంలోఓ ప్రశాంత్‌రెడ్డికి వత్తాసు పలికే కొందరు ఉద్యోగులతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవస్తే ఉద్యోగులకు చాలా చేశాననే ఉద్దేశ్యంతో సిఎం అలా మాట్లాడటం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగులను గేటు ముందు నిల్చోబెడితే ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఇప్పటికే మూడు నుండి నాలుగుసార్లు ఉద్యోగులతో చర్చలు జరిపిన మాట వాస్తవం కాదా అని మా నాల అన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ప్రశాంత్‌రెడ్డికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే గడిచిన పది సంవత్సరాల కాలంల టీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలలు మేము చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రజావేదిక ఏర్పాటు చేసి బహిరంగ చర్చకు రావలని ప్రశాంత్‌రెడ్డికి మానాల సవాల్ విసిరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి వేణురాజ్, నర్సయ్య, బుచ్చయ్య, గంగాప్రసాద్, కిషన్, ప్రవీన్, మల్లయ్య, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ప్రజాపక్షం/ముధోల్ :మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు.గురువారం మండలంలోని బ్రహ్మణ్‌గాంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.గిట్టుబాటు ధర కల్పి స్తూ ప్రభుత్వం పండించిన పంటల్ని కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు.దళారులకు అమ్మి రైతులు మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలుకేంద్రాల ద్వారా లాభార్జన పొందాలని విన్నవించారు. క్వింటాలుకు 7280 మద్దతు ధర కల్పించడం జరిగిందన్నారు. పంటకొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారుల్ని ఆదేశించారు.బైంసా ఏఎంసి చైర్మన్ షిందే ఆనంద్రావు పటేల్,డైరెక్టర్ రామ్‌నాథ్,ముధోల్ పిఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,నాయకులు పల్లోళ్ళ నాగేష్,ఆయా గ్రామాల నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాఫలాలు అందించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య

ప్రజాపక్షం/మంచిర్యాలః పాఠశాల విద్యాశాఖ కార్యక్రమాలను ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు జిల్లా సైన్స్ కేంద్రం మంచిర్యాలలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి గుణాత్మక విద్య, నాణ్యమైన విద్య, డిజిటల్ విద్యను అందించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యూడైస్ ప్లస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, కృత్రిమ మేధ తరగతులు, సాంకేతిక విద్య అమలు, సమయానికి పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ మొదలైనవి అందేలా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు చౌదరి, యశోదర, శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, డిసిఇబి సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, ఏఎస్‌సి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/హుస్నాబాద్ : తెలంగాణ రవాణాశాఖ మరియు బి సీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు జన్మదిన వేడుకలను హుస్నాబాద్ పట్టణంతో పాటు డివిజన్ పరిధి లోని అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో కేకుకట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభకర్ గౌడు నియోజకవర్గంలోని సుందరగిరి వేంకటేశ్వరా దేవాలయం, పొట్లపెల్లి స్వయం భూ రాజారాజేశ్వరాదేవా లయం, హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మదేవాల యంలో,కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి పలు దేవాలయాల్లో అలయ సిబ్బంది, అర్చకుల ఘనస్వాతం పలికారు. అనం తరం మంత్రి కార్యకర్తలతో కలిసి క్యాంపు కార్యలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడులకలను జరుపున్నారు. కాంగ్రేస్ యూత్ కాంగ్రేస్ నాయకులు ప్రభుత్వ అసుపత్రిలో పేసెం ట్లకు సండ్లు, బ్రేడ్లు పంపిని చేసి రక్తదానం చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు మాట్లాడుతూ నాకు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి నన్ను ఎమ్మెల్యేగా గెలి పించి మంత్రిని చేసిన నియోజకవర్గ ప్రజలను నా గుండేల్లో పెట్టుకుని చూసుకుంటానని నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికి ధన్యావాదలు తెలిపారు .నిన్న అపరే షన్ సిందూర్ తరువాత కూడ పాకిస్తాన్ పశ్చాతాప పడకుండ కవ్వింపు చర్యలకు పాల్పడుతుందని భారతప్రభుత్వం వారికి సరైన విధంగా జవాబు చెప్పడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి ప్రత్యేక ధన్యా వాదాలు తెలిపారు. ఈ లాంటి సమయంలో పార్టీలకు అతీ



తంగా దేశంలోని ప్రతి ఒక్కరు భారత దేశానికి అండగా నిలు వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అధికా రులు పాల్గోన్నారు.

మద్దూరు/ధూల్మిట్ట : తెలంగాణ బిసి మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభకర్ జన్మదిన వేడుకలలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పీటీసి గిరి కొండల్‌రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్‌లు ఉమ్మడి మద్దూరు, ధూల్మిట్ట మండలాల కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రేస్ ఉపాధ్య క్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, ధూల్మిట్ట మండల గ్రామశాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, పిఎసిఎస్ డైరె క్టర్ శ్రీనివాస్ మండల, వివిధ గ్రామాల కాగ్రేస్ పార్టీ నాయ కులు తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మంగపేట:మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు బెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యు లను గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీని వాస్ యాదవ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 41వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్ర మంలో సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబో యిన నరేందర్, మండల యూత్ నాయకులు గౌని రమేష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రేసు రమేష్, గ్రామ యూత్ అధ్యక్షులు పాను గంటి లవణ్, అంతటి వెంకటేష్, పోగు ఆదినా రాయణ, జీగట శ్రీనివాస్, అన్నల వెంకన్న, రాసకొండ వెంకన్న, కాంగ్ర వెంకటేశ్వర్ రావు, నైనారావు కేశవులు జగటి నర్సయ్య, జీగాట నాగయ్య, తడికాల సతీష్, బోనగాని కుమార స్వామి, రేసు యాకన్నా పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి



ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళే శ్వరం క్షేత్రంలో ఈ నెల 15 నుండి 26 వరకు 12 రోజుల పాటు ప్రతిష్ఠాత్మకంగా జరిగే కాళే శ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం క్షేత్రంలో గురువారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దేవస్థానం పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాలు, సిసికెమె రాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా ఏర్పాట్ల గురించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాలకు తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు హాజరు కానున్నా రని, భక్తులకు ఎలాంటి ఇబ్బందుకు తలెత్త కుండా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలి పారు. అంతకు ముందు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రధాన రాజ గోపురం వద్ద ఆయనకు ఆలయ అధికారులు,అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఐజీ చంద్రశేఖర్ రెడ్డి వెంట ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహ దేవపూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, జిల్లా స్థాయి పోలీసు అధి కారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దుచేయాలి

### లబ్ధిదారుల ఎంపికను అధికారులకే ఇవ్వాలి

### బిఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దుచేసి, లబ్ధిదా రుల ఎంపికను అధికారులకే ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పొన్న బిక్షపతి, జిల్లా ఇన్చార్జి వేల్పు గొండ మహేందర్ లు మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెత్తనం చెలాయిస్తూ ప్రభుత్వ అధికా రులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. నిరు పేదలను ఇబ్బందులకు గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అధి కార పార్టీ నాయకులు అధికారులను ఒత్తిడికి గురిచేస్తు న్నారు. నిరుపేదలను గుర్తించి వారికి ఇండ్లు మంజూరు చేయాలని లేని ఎడల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇండ్ల మంజూరు సమాచారాన్ని సేక రించి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లోని ఎంపీడీ వోలను జిల్లా కలెక్టర్ ను బాధ్యులను చేస్తూ గూడు లేని నిరుపేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలను రద్దు చేసేంతవరకు వివిధ రూపాలలో పార్టీ కార్యాచరణ తీసుకుంటుందని, ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాల పల్లి నియోజకవర్గ ఇంచార్జి మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు కొయ్యడ దామోదర్, నియోజ కవర్గ ప్రధాన కార్యదర్శి కోడెపాక విజయ, పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా గుర్రపు నాగరాజు గౌడ్

ప్రజాపక్షం/టేకుమట్ల:బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా మండలం లోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన గుర్రపు నాగరాజు గౌడ్ ను, జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నాంసాని రమేష్ ను నియమించినట్లు భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఏడునూతల నిషిధర్ రెడ్డి వెల్లడిం చారు. నాగరాజు గత 4 సంవత్సరాలుగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో చురుకుగా పాల్గొనడం, పార్టీ కార్యకర్తలకు అండగా ఉండడం, మండలంలో పార్టీ ఎదుగుద లకు కృషి చేసినందుకు మండల అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా గుర్రపు నాగరాజు మాట్లాడుతూ, మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించినందుకు గౌరవంగా భావిస్తున్నాని అన్నారు. మండలంలో పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో రాబోయే రోజుల్లో పార్టీ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్నకి, చదువు రామ చంద్ర రెడ్డి కి, కన్నం యుగేందర్, నాగపురి రాజమౌళి గౌడ్, రాష్ట్ర నాయకులు కాసర్ల అరవింద్ రెడ్డికి, మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ , నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచం దర్ రావుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేసా చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న అధికార యంత్రాంగం



ప్రజాపక్షం/వెంకటాపూర్:ఇసుక క్వారీ లకు అక్రమ గ్రావెల్ తరలిస్తున్నారని ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని,గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్య క్షుడు పూనెం ప్రతాప్ అన్నారు. మండల పరిధిలోని ఆదివాసుల సమస్యల పట్ల ఆదివాసి గ్రామాల పర్యటనలో భాగంగా ఎదిర గ్రామంలో యువతతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పేసా చట్టాలని నీరుగారుస్తూ ,ప్రభుత్వ భూములలో ఉన్న మొర్రం ఇసుక ర్యాంపుకు అక్రమంగా భారీ వాహనాల ద్వారా తోలకలు జరుపుతూ, ఏజెన్సీ ప్రాంతంలో హక్కులు చట్టాలను అధికారులు కుని చేస్తున్నారని, వాటిని కాపడవాల్సిన స్థానిక తహశీల్దార్ గారు ఏమా త్రం స్పందించకుండా ఉండటం ఇది ఎంత వరకు సమంజసమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టానికి అనుగుణంగానే గ్రావెల్ తవ్వకాలు జరపా లని డిమాండ్ చేశారు. అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల వైపే ఏకపక్షంగా వహిస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా నడుచుకుంటున్నా రని ఆయన మండిపడ్డారు. పంచాయత్స్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్ట్ ఏరియాస్ (పెసా) నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలోని ఇసుక రీచ్‌లను గిరిజన సహకార సంఘాలకే కేటాయించాలని, ఇసుక ర్యాంపులలో బినామీ వ్యవస్థ రద్దుచేసి పూర్తిస్థాయిలో ఆదివాసులకి ఇసుక రీచ్‌ల కేటాయింపు పెసా నిబంధనలకు అనుగు ణంగా జరగాలి అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ గ్రావెల్ దందా పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ గ్రావెల్ నివారణ చర్యలు తీసుకోవా లని అన్నారు. అధికారులు చర్యలు తీసుకొని పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాక తప్పదని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. చంటి, కృష్ణ సురేష్, పవన్, ప్రకాష్, అనిల్ తదితరులు ఉన్నారు.

## యువకుని వివాహానికి ఆర్థిక సాయం చేసిన కుంజా సూర్య



ప్రజాపక్షం/మంగపేట:మంగపేట మండలం లోని దోమేడ గ్రామా నికి చెందిన నిరుపేద కుటుంభానికి చెందిన కొమరం భాను ప్రకాష్ తల్లి దండ్రులు అనివార్య కారణాల వల్ల స్వర్గస్తులవ్వగా యువకునికి పెళ్లి నిచ్చయం కాగా అయన పరిస్థితి తెలిసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమా రుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ములుగు నియోజకవర్గ ఆశ కిరణం కుంజా సూర్య పెళ్లి ఖర్చులకు స్థానిక నాయకులచే 20,000 వేల రూపాయలు పంపించగా వాటిని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేం దర్, గ్రామ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు, మహ్మద్ ఆశీ, కొమరం కన్నయ్య, మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసులు తప్పవు

### ఎస్ఐ గన్నమనేని శ్రవణ్ కుమార్



**ప్రజాపక్షం/చిట్యాల:** చలివాగు నుండి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్సై గన్నమనేని శ్రవణ్ కుమార్ తెలిపారు. గురువారం ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అందుకుతండా గ్రామానికి చెందిన కాసాని రవి ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, ఇక నుండి ఎవరు కూడా అనుమతి పత్రాలు లేనిది అక్రమంగా ఇసుకను తరలించకూడదని, తరలిస్తే మాత్రం చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# 10వ తేదీన ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం



**ప్రజాపక్షం/మహాదేవపూర్;** ఈ నెల పదవ తేదీన హన్మకొండలో నిర్వహించే ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ రౌండ్ టేండ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అయూబొద్దీన్ గురువారం ప్రకటనలో పిలుపునిచ్చారు.ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మెన్ నందగిరి రజినీ కాంత్ పిలుపు మేరకు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మెన్ తీమ శ్రీనివాస్ రావు,మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గం ముఖ్య అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు.వరంగల్,ఖమ్మం,నల్గొండ,జిల్లాలలోని ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సంఘాల నాయకులు,వివిధ పార్టీల నాయకుల మద్దతు తెలిపి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను తీరేవిధంగా కృషి చేయాలని కోరారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిసిఒ



**ప్రజాపక్షం/మల్హర్:** మండల కేంద్రమైన తాడిచెర్లతో పాటు మల్లారం, ఎడ్లపల్లి, కొయ్యూరులోని కొనుగోలు కేంద్రాలను గురువారం డిసిఒ వాల్య నాయక్ పరిశీలించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో వేగం పెంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ,రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించాల్సిందే...!

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తో దీటుగా జవాబు చెప్పి భారత దేశ ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని మహిళల నుదుటి సిందూరాన్ని దూరం చేసిన పాక్ ఉగ్రవాదులపై ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న ప్రతి చర్యను స్వాగతించాల్సిందేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించే ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతు పలకాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పాక్ ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు దేశ రక్షణ దళాలు చేపడుతున్న మెరుపు దాడులు ప్రశంసనీయమని కొనియాడారు. అదును చూసి పాక్ పై దెబ్బ కొట్టిన ప్రధాని నరేంద్ర మోదీ ఎత్తుగడల ముందు పాక్ సైన్యం, ఉగ్రముకలు వెనుకడుగు వేయక తప్పలేదని చెప్పారు. అయితే పాకిస్తాన్ ఉగ్రమూకల్ని తుదముట్టించే వరకు సర్జికల్ స్ట్రైక్స్ కొనసాగించాలని అన్నారు. గంటసేపు భారత్ చేపట్టిన క్షిపణి దాడులతో పాక్ సైన్యం, ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పినట్లయిందని పేర్కొన్నారు. 28 మందిని పొట్టన పెట్టుకున్న పాక్ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పాలని దేశ ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నట్లు వివరించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతిరెడ్డి వెంకట రెడ్డి

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని బెజ్జంకి,ముత్తన్నపేట,డెజ్జంకి క్రాసింగ్,తోటపల్లి,దాచారం గ్రామాల్లో సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఆధ్వర్యంలో గ్రామ శాఖల సమావేశాన్ని నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట రెడ్డి హాజరై మాట్లాడారు.దోపిడికి వ్యతిరేకంగా అన్యాయాని ఎండగట్టడంలో సిపిఐ ఎప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శులను ఎన్నుకున్నారు.బెజ్జంకి గ్రామ కార్యదర్శిగా కల్లూరి బాలమల్లు,సహాయ కార్యదర్శిగా పొట్లపల్లి లక్ష్మ ణ్,గుగ్గిళ్ళ గ్రామ కార్యదర్శిగా తిప్పరవేణి పర్శరాములు,సహాయ కార్యదర్శిగా చిట్టి శ్రీనివాస్,తిమ్మాయిపల్లి కార్యదర్శిగా దానమనేని ప్రదీప్,సహాయ కార్యదర్శిగా తాటికొండ రవిందర్,గూడెం గ్రామ కార్యదర్శి మాంకాళి అనిల్,సహాయ కార్యదర్శిగా హనుమాండ్ల గోపాల్ రెడ్డి,కల్లెపల్లి గ్రామ కార్యదర్శిగా బిక్షపతి ,సహాయ కార్యదర్శిగా దొంతి లక్ష్మ ణ్,దేవక్కపల్లి గ్రామ కార్యదర్శిగా సోరుపాక మల్లయ్య,ముత్తన్నపేట గ్రామ కార్యదర్శగా రామంచ శేఖర్,సహాయ కార్యదర్శిగా కుంట రాజు,బెజ్జంకి క్రాసింగ్ కార్యదర్శిగా కోమటిరెడిడ అంజయ్య,సహాయ కార్యదర్శిగా దర్శనాల మహేందర్, తోటపల్లి గ్రామ కార్యదర్శిగా వెన్న నర్సయ్య, దాచారం గ్రామ కార్యదర్శిగా దీటి మల్లే శం ,సహాయ కార్యదర్శిగారమేష్‌లు ఎన్నికైనట్లు వెంకటరెడ్డి తెలిపా రు.


# సాంకేతిక, స్థిరమైన వ్యవసాయ పద్ధతులపై ప్రత్యేక దృష్టి

### ఉద్యానవన పంటల సాగులో అగ్రగామిగా తెలంగాణ

### శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యానవన యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:** వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులు, స్థిరమైన సాగు విధానంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు శివారులోని యూనివర్సిటీలో గురువారం హైదరాబాద్ కు చెందిన మారుత్ డ్రోన్స్ సంస్థతో ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి, విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో ఉద్యాన పంటలపై పరిశోధన, అభివృద్ధి మరియు శిక్షణలో సహకారాన్ని పెంపొందించడానికి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణలోని ఉద్యానవన పంటల ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామిగా ఎదుగుతుండగా, ఈ భాగస్వామ్యం డ్రోన్ ఆధారిత సాంకేతికత యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించి ఖచ్చితమైన వ్యవసాయం, పంట పర్యవేక్షణ, తెగులు, వ్యాధుల అంచనా, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు మెరుగుపరచడం లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, ఆరు ప్రధాన ఉద్యానవన పంటలైన మిరప, పసుపు, టమోటా, వంకాయ, ఆయిల్ పామ్, మామిడి పరిశోధన, శిక్షణ కార్యక్రమాలు మరియు సాంకేతిక అభివృద్ధిపై సంయుక్తంగా పని చేస్తాయని తెలిపారు. తెలంగాణ రైతులకు వినూత్న పద్ధతిలో సాంకేతిక సలహాలు అందిస్తూ పరిష్కరించేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మరియు డ్రోన్ల ఏకీకరణతో దిగుబడి, తెగులు, వ్యాధుల అంచనా వేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, మారుత్ డ్రోన్ కో ఫౌండర్ ప్రేమ్ కుమార్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ చీనా నాయక్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ మరియు డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీనివాసన్, టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ వీణ జోషి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందని, రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చే సిన కొనుగోలు కేంద్రాలకే ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ దీక్షా పరులకు భిక్ష



**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్‌లో హనుమాన్ దీక్షపరులకు, ప్రజలకు బిక్ష తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదినం సందర్భంగా కొహెడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత పార్లమెంట్ సభ్యులుగా మొదటి సారిగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్రం కోసం తను చేసిన పోరాటం అమోగమన్నారు.వారి పోరాట ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రజాపాలన ప్రభుత్వంలో భాగస్వాములు అయి నేడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్ర రవీందర్, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోరిత్యాల లక్ష్మ ణ్, తిరుపతిరెడ్డి, రాజేందర్, వెంకటేశ్వర్లు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# హేమాచల బ్రహ్మోత్సవాలకు ఉత్సవ కమిటీ

**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణలో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరి గుట్టగా పిలువబడే ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంబుగా వెలసిన మల్లూరు గుట్ట శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి 2025 బ్రహ్మోత్సవాలు సందర్భంగా దేవాదాయ కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు 13 మంది సభ్యులతో ఉత్సవ కమిటీ నియమించబడ్డారు. ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించిన వీరు 08052025 నుండి 1705 2025 వరకు ఉత్సవ కమిటీ సభ్యులుగా కొనసాగుతారని ఆలయ ఇఒ శ్రవణం సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

# ధనలక్ష్మి సమైక్య నూతన మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండల ధనలక్ష్మి సమైక్య పరిధిలోగల 26 గ్రామాల సమైక్య సంఘలు కలిసి నూతన బైలా ప్రకారం మండల సమైక్య నూతన కమిటీని ఎన్నుకున్నట్లు డిపిఎం సోమయ్య తెలిపారు. నూతన మండల అధ్యక్షురాలుగా గువ్వాడి రజిత, కార్యదర్శిగా బండి శ్రీజ, కోశాధికారిగా అభ్యంగుల రాణిలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల రవి వర్మ, శ్రీనివాస్, రాజేందర్, మంజుల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా మరోసారి బివిగౌడ్

**ప్రజాపక్షం/చిట్యాల:** మండల కేంద్రానికి చెందిన బుర్ర వెంకటేష్ గౌడ్ ను బిజెపి పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు గురువారం బుర్ర వెంకటేష్ గౌడ్ ను రెండవసారి భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపురి రాజమౌళి గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి, వెన్నంపల్లి పాపయ్యా, కన్నం యుగదిశ్వర్, దొంగల రాజేందర్, జిల్లా మండల నాయకులకు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.